# ప్రముఖులపై పద్యాలు - by శ్రీ ఆదిభట్ల కామేశ్వర శర్మ

Back Home
ఈ పేజీని పంపండి

ఉగాది ఉత్సవాల్లో భాగం గా కళాతపస్వి, పద్మశ్రీ కాశీనాధుని విశ్వనాథ్ గారిని సన్మానించిన సభలో సన్మాన పత్రం లో రాసిన సీసం..



సీ.
ఎవ్వాని పాటవమ్మొగసి
కైలాసాద్రి
శంకరాభరణమ్ము చక్కదెచ్చె
ఎవ్వాని కౌశలమ్మెలమి
సోముడు మెచ్చి
సిరివెన్నెలలు యుర్వి
చిలకరించె
ఎవ్వాని చాతుర్యమవ్వార్నిధిని
జొచ్చి
సుస్వాతి ముత్యమ్ము సుబ్బజేసె
ఎవ్వాని
దీపింపనేగనాయీశుండు
సర్వమంగళ తాను సరసనిలిచె

ఆ.వె.
సూత్రధారణందు సూత్ధానుడవ్వాడు
పాత్రధరుల పాలి పద్మజుండు
కళను దాల్చు వాని గడప బుట్టిన వాడు
విజ్ఞుడాతడేను విశ్వనాథు

ఈ మధ్య మధుర గాయని శ్రీమతి పి.సుశీల గారికి దుబాయి లో జరిగిన సన్మానం లో సన్మాన పత్రం లో ఆరంభం గా రాసిన ఆటవెలది..

కమ్రగానశీల కచ్ఛపీస్వరమాల
సామవేద సాల చారుశీల
వాసుదేవునీల వాణి మానసబాల
పికములీవు కావె పీసుశీల

నా గురుదేవులు పరమ పూజ్య శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి నన్నుఆశీర్వదించ మా ఇంటికి వచ్చిన సందర్భం లో ఆయనకి స్వాగతమిస్తూ..

ఉ.
ముప్వురు మూర్తులొక్కరగు మూర్తియు సద్గురు మూర్తినేడు తా



దవ్వుల మీరి ఇద్దరిని దాసుని
గావగ వచ్చునంచు నే
పువ్వుల బాటనేయ తల
పోయుచు నేగితి పుష్పవాటికిన్
నివ్వెరబోతినవ్విరుల
నింకెరనేగగ గాంచినంతటన్

సీ.
పరమేష్టిపీవంచు పరమ
పూజ్యానీదు
పాదసీమకునేగె పంకజములు
హరి రూపు నీలోన
సరిజూచెనోయేమొ
కనుదోయి కాజనెన్
కలువపూలు
హరుడపీవంచునీ హరుపిమ్మడింపగా
శంకరానినుజేరె చంపకములు
గురుదేవ నీ మోపి చిరునవ్వయై పెల్గ
మాలి మిన్ నినుగూడె మల్లె పిరులు

తే.గీ
పిరులనత్తోట గనలేక పెతనుచెంది
పథమునరపింద మగు మదిన్ బరచినాను
నడచి రావయ్య మాంటి నడవలోకి
సచ్చిదానంద గురుదేవ సన్నుతాంగ

---

మీ సూచనలు, అభిప్రాయాలు రచయిత ఆదిభట్ల కామేశ్వర శర్మ కి తెలియచేయండి.